## ఎల్బీ స్టేడియం కి భారీ సంఖ్యలో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ కి రానున్నటువంటి కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున కరిగే హైదరాబాద్ కి రావడం జరిగింది కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల సమ్మేళనంలో కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని మేడ్చల్ నుండి భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల. సమ్మేళనంలో పాలుగోన్నా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాజి మెడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ సి హెచ్ రమేష్ యాదవ్ మాజీ మార్కెట్ ఛైర్మన్ ఉగాండా పురం సత్యనారాయణ నడికోపు నాగరాజు చాపరాజు రామన్నా గరి సంతోష్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు టి యాదగిరి ధాత్రిక లింగం కౌడే మహేష్ తలారి కృష్ణ ముదిరాజ్ బొక్కారఘుపతిరెడ్డి ట్రైలర్ రాజు గౌడ్. నడికోపు బాలమల్లేష్ పంజర నరసింహ స్వామినాడికప్పు రంజిత్ ముదిరాజ్ తధీతార్లు పాలుగొనడం జరిగింది

## వంగవీటి మోహన రంగ విగ్రహానికి నివాళు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లీ జులై 04 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ**
కె పి హెచ్ బి కాలనీ 3వ ఫేస్ కూకట్‌పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన క్రీ.ఎఎ శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ ముమ్మారెడ్డి ప్రేమకుమార్.ఏర్పాటు చేసిన టువంటి కేకు ని , కమిటీ సభ్యులు, రంగా అభిమానులతో కలిసి కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ సభ్యులు ,జనసేన పార్టీ నాయకులు , వివిధ పార్టీ నాయకులు మరియు వంగవీటి మోహన రంగా అభిమానులు పాల్గొన్నారు.

## నన్ను ఆపావంటే రివాల్వర్‌తో కాల్చిపారేస్తా.. జూబ్లీహిల్స్ క్లబ్ జీఎంకు బెదిరింపులు




**బంజారాహిల్స్,జూలై 4:** 'బిడ్డా సెప్టెంబర్ వచ్చిందంటే వచ్చేది మేమే%ౌ%' ' నన్ను అపావంటే రివాల్వర్ తీసుకుచ్చి అడ్డుకునే వారిని కాల్చిపారేస్తా..' 'నన్ను లోపలికి పంపించకపోతే సీఎం రేవంత్‌రెడ్డి వద్దనుంచి కాల్ వస్తుందంటూ..' జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తిని బెదిరింపులకు గురిచేసిన మాజీ సభ్యుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ సొసైటీ హౌజింగ్ సొసైటీ సభ్యుడిగా ఉన్న కొసరాజు జ్యోతిప్రసాద్‌ను సొసైటీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడంటూ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా తొలగించారు. సొసైటీ సభ్యత్వం కోల్పోవడంతో పాటు ప్రవర్తన సరిగాలేదన్న కారణంతో కొసరాజు జ్యోతిప్రసాద్‌ను జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ నుంచి సైతం తొలగించారు. ఈ క్రమంలో ఆయనను క్లబ్‌లోకి రానివ్వవద్దంటూ యాజమాన్యం అక్కడి సెక్యురిటీ సిబ్బందిని ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో గత నెల 23న జూబ్లీహిల్స్ క్లబ్‌లోకి వస్తున్నానని, తనను అడ్డుకుంటే అంతుచూస్తానంటూ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న జగదీశ్‌రెడ్డికి కాల్ చేశాడు. అయితే క్లబ్‌లోకి రానివ్వడం కుదరదని జీఎం జగదీశ్వర్‌రెడ్డి సమాధానం ఇచ్చాడు.దీంతో ఆగ్రహానికి గురయిన కోనేరు జ్యోతిప్రసాద్ సొసైటీ కార్యదర్శితో పాటు ఇతర వ్యక్తులను ఉద్దేశించి తీవ్రపదజాలంతో దూషించాడు. సెప్టెంబర్ తర్వాత తామే వస్తున్నామని, నీ సంగతి చూస్తానంటూ బెదిరించాడు. అంతటితో ఆగకుండా పలుమార్లు ఫోన్లు చేస్తూ తనను అడ్డుకుంటే రివాల్వర్ తెచ్చి కాల్చిపారేస్తానని, సీఎం రేవంత్‌రెడ్డి ఇంటికి దగ్గర్లోనే ఉంటానని, ఆయననుంచి కాల్ వస్తుందంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు. దీంతో తనకు ప్రాణహాని ఉందని, తనను చంపుతానంటూ బెదిరించిన జ్యోతిప్రసాద్ మీద చర్యలు తీసుకోవాలంటూ జీఎం జగదీశ్వర్‌రెడ్డి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన జూబ్లీహిల్స్ పోలీసులు కోర్టు అనుమతి తీసుకున్న అనంతరం గురువారం బీఎన్ఎస్ 351(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వంగవీటి మోహన రంగ చిత్రపటానికి నివాళు లర్పించిన కూకట్ పల్లి పాత్రికేయులు



**కూకట్ పల్లి జూలై 4 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లో పాత్రికేయుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ క్రీ.ఎఎ శే. వంగవీటి మోహన రంగ 78వ జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పెన్సిల్, లు అందజేశారు . ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పాత్రికేయ లు దాసరి రాహుల్ ప్రదీప్, ఎడ్ల రంజిత్, ఇప్ప రాకేష్, కొత్తూరు మహేష్, సత్య ప్రసాద్, నాగ మణికంఠ నాయుడు, మారుతి సాగర్, అనిల్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొని రంగా చిత్రపటానికి పూలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## భార్యను అనుమానంతో హత్య చేసిన భర్త



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్లో నివాసం ఉంటున్నటువంటి రాంబాబు అతడి భార్య ప్రశాంతి 22 5 నెలల పాపతో ఉంటున్నారు గురువారం రాత్రి భార్యపై అనుమానంతో భర్త హత్య చేసి పరారైనట్లు స్థానికులు ప్రశాంతి బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు ఎసిపి శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రాంబాబు అతడి భార్య ప్రశాంతి 22ను గొంతు నులిపి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని రాంబాబు కోసం గాలిస్తున్నారు.

## రెవెన్యూ. అటవీ శాఖ హద్దులు నిర్ణయించండి



**- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** :అటవీ శాఖ రెవెన్యూ శాఖ మధ్యనే ఉన్న వివాదాస్పద భూములను వెంటనే హద్దులు నిర్ణయించి పరిష్కరించాలని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో తూప్రాన్ డివిజన్లో ఉన్న తహసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,మండల సర్వేలు, ఫారెస్ట్ అధికారు లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు .రెండు శాఖల మధ్య విభాజకతంగా ఉన్న భూములను సర్వే చేసి అవసరమైతే జాయింట్ సర్వే నిర్వహించి విభాగం లేని భూములుగా చేయాలని చెప్పారు.ఈ సమావేశం లో తూప్రాన్ డివిజన్ లో ఉన్న మండల తహసీల్దార్ లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు హాజరయ్యారు.

## శాకాంబరి దేవి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లీ జులై 04 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లీ సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2, లో ఆషాడ మాసం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకాంబరీ దేవి ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఉత్సవాల భాగంగా దేవాలయంలోని అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కూరగాయలతో అలంకరించారు. ఈ కార్యక్ర మంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మా రెడ్డి, భాస్కర్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కె పి హెచ్ బి లో వంగవీటి రంగా విగ్రహానికి నివాళులు



**కూకట్ పల్లీ జులై 04(వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ నియోజకవర్గం కె పి హెచ్ బి లో బస్టాప్ లో శుక్రవారం వంగవీటి రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
పేద ప్రజల కోసం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి రంగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్, పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్ర మానికి బండి రమేష్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులుమహిళ నాయకులు. వంగవీటి రంగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహ స్థలం కొరకు కమిషనర్ కు వినతి పత్రం

**- తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా కురుమ కులస్తులందరూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం విగ్రహ స్థాపన కోసం శంకర్పల్లి మున్సిపల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ స్థలం కోసం శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు అలాగే ఈరోజు శంకర్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ మండలంలోని వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు -: ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లీ జులై 04 (వాస్తవ తెలంగాణ) కూకట్ పల్లీ**
కె పి హెచ్ బి రోడ్ నెంబర్ ఒకటి లో శుక్రవారం అల్లూరి సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ముమ్మిడివరం ఎమ్మెల్యే సుబ్బరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెన్నులో వణుకు పుట్టించిన మహా యోధుడు.. మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నేటి యువతరం అందరికీ తెలిసేలా వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె పి హెచ్కా బి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, సీనియర్ నాయకులు శ్యామలరాజు, కిరణ్ వర్మ ,భీమరాజు, ప్రభాకర్ గౌడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మేడ్చల్ కలెక్టర్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
మేడ్చల్ పట్టణంలోని కిష్టాపూర్ నాలుగో వార్డ్ లో ఉన్నటువంటి గురుకుల పాఠశాల ని మేడ్చల్ కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది అనంతరం విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు పాఠశాల వాతావరణం ఎలా ఉంది డ్రైనేజ్ సిస్టం ఫుడ్ మెనూ ఎలా ఉందని విద్యార్థులని అడగడం జరిగింది విద్యార్థులు సైన్స్ ల్యాబ్ టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ కొద్దిగా సమస్యగా ఉందని కలెక్టర్కు విన్నవించుకోవడం జరిగింది . మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి విద్యార్థులు చెప్పిన సమస్యలు వెంటనే పరిష్కరిస్తానాని చెప్పడం జరిగింది విద్యార్థులు చక్కగా చదువుకొని మీ బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని కష్టపడి చదివి తల్లిదండ్రులని బాగా చూసుకోవాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళు లర్పించిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**కూకట్ పల్లీ జులై 04 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లీ సర్కిల్ ఉషా ముల్లపూడి కమాన్ కూడలిలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డపల్లి రాజేశ్వరరావు.. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు పాత్ర మరువలేనిది. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యువ నాయకుడిగా ఆయన జీవిత చరిత్ర ప్రతి భారత యువతకి ప్రేరణగా నిలవాలి. అల్లూరి గారి త్యాగాల్ని స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు ఆయన ఆత్మీయ స్ఫూర్తిని చేరవేయాలి," అని కొనియాడారూ. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు,మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

